TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



RNI: TELTEL12349 మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 97 27- 6 - 2024 గురువారం పేజీలు : 6 వెల.4/-



## మీ చిరునవ్వుతోనే..

# అందరం హ్యాపీ

- మీ డైరెక్షన్ కోసం వెయిటింగ్
- కీలక బిల్లుల ఆమోదం మీ వల్లే
- స్పీకర్ బిర్లాపై ప్రధాని మోదీ ప్రశంసలు
- అందరికీ అవకాశం ఇవ్వండి
- ప్రజల తరపునే విపక్షం వాణి
- రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యం కావాలి
- స్పీకర్‌కు ప్రతిపక్ష నేత రాహుల్ సూచన

ఢిల్లీ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్డీయే అభ్యర్థి ఓం బిర్లా వరుసగా రెండోసారి ఎన్నిక కాగ.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్పీకర్‌గా ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. స్పీకర్ స్థానంలో ఓం బిర్లాను కూర్చొబెట్టిన అనంతరం మోదీ లోక్ సభలో మాట్లాడుతూ, బిర్లాపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా సభ నిర్వహణలో బిర్లా కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్ల పాటు మీ మార్గదర్శకత్వం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. మీ మధుర చిరునవ్వు సభ మొత్తాన్ని సంతోషంగా ఉంచుతుందని ప్రశంసల జల్లు కురిపించారు. మీరు రెండవ సారి స్పీకర్ పదవికి ఎన్నిక కావడం గౌరవప్రదమైన విషయం అని బిర్లాను అభినందించారు. 70 ఏళ్ల స్వాతంత్ర్యంలో జరగని పనులు మీ అధ్యక్షతన ఈ సభ వల్లే సాధ్యమయ్యాయని ప్రధాని అన్నారు. కీలక బిల్లులు మీ నాయకత్వంలో ఆమోదం పొందాయని.. ప్రజాస్వామ్య సుదీర్ఘ ప్రయాణంలో అనేక మైలురాళ్లు వచ్చాయని తెలిపారు. 17వ లోక్‌సభ సాధించిన విజయాల గురించి దేశం గర్విస్తుందని తనకు చాలా నమ్మకం ఉందని మోదీ పేర్కొన్నారు..

### అందరికీ సమానంగా..

రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. లోక్‌సభ స్పీకర్ ప్రజల గొంతుకకు మధ్యవర్తి అని, గతం కన్నా ఈ సారి ప్రతిపక్షం ఆ స్వరానికి ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన అన్నారు. స్పీకర్ కు ప్రతిపక్షాలు సహకరిస్తాయని, సభలో ప్రతిపక్షాల స్వరాన్ని అనుమతించాలని అన్నారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వం సహకరించాలన్నారు. ప్రభుత్వానికి ఎక్కువ రాజకీయ అధికారం ఉందని అలాగే ప్రతిపక్షం కూడా భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని గుర్తు చేశారు. ప్రతిపక్షాల వాణి ఎంతవరకు వినిపిస్తుందో ఈ సభలో స్పీకర్ నిర్ణయిస్తారని, అయితే రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ ప్రజలు కట్టుబడి ఉన్నారని ఈ ఎన్నికలు రుజువు చేశాయన్నారు. ప్రజల మద్దతుతో తాము పార్లమెంటులో పూర్తిగా ప్రాతినిధ్యం వహిస్తామని.. ప్రజల రాజ్యాంగ హక్కులను పరిరక్షించడానికి పోరాడుతూనే ఉంటామని రాహుల్ గాంధీ చెప్పారు. ఇదే సందర్భంగా తమ విపక్షాలకు మాట్లాడేందుకు తగిన అవకాశాలు కల్పించాలని కొత్త స్పీకర్ ఓం బిర్లాను కోరారు.. ఇక సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. "అధికార పార్టీపై కూడా స్పీకర్ నియంత్రణ ఉండాలి. మాట్లాడేందుకు అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. సభ సజావుగా సాగేందుకు పూర్తిగా సహకరిస్తాం" అని అఖిలేష్ అన్నారు.

### సభలో సభ్యులు అవాక్కు

స్పీకర్ ఎన్నిక సందర్భంగా లోక్‌సభలో ఆశ్చర్య ఘటన చోటు చేసుకుంది. ఓం బిర్లాను స్పీకర్‌గా స్థానం వద్దకు తీసుకు రావాలని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ కోరారు. దీంతో ప్రధాని మోదీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుతో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓం బిర్లా కూర్చున్న సీటు వద్దకు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి..స్పీకర్ స్థానం వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఓం బిర్లా పక్కనే ఉన్న ప్రధాని మోదీతో రాహుల్ గాంధీ కరచాలనం చేశారు. మోదీ కూడా నవ్వుతూ రాహుల్‌తో చేయి కలిపారు. మోదీతో రాహుల్ కరచాలనం చేయడంతో ఒక్కసారిగా సభలో సభ్యులంతా అవాక్కయ్యారు. నిన్నటి వరకు తీవ్రంగా రాజకీయ విమర్శలు చేసుకున్న ఇద్దరు నేతలు నవ్వుతూ కరచాలనం చేసుకోవడంతో అంతా షాక్‌కు గురయ్యారు.

### చంద్రబాబు శుభాకాంక్షలు ..

వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్‌డీఏ అభ్యర్థి ఓం బిర్లా ఎన్నికైన ఆయనకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "18వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు అభినందనలు. మన పార్లమెంటరీ సంప్రదాయాలను నిలబెట్టి, చిత్తశుద్ధితో, విజ్ఞతతో సభను నడిపించడంలో ఆయన విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని ట్వీట్ చేశారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్



మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట/ ఢిల్లీ వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ఢిల్లీలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వీరితోపాటు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ గారు, తదితరులు ఉన్నారు .

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యమేలా?

- మండిపడిన హైకోర్టు
- జాప్యానికి కారణం చెప్పాలని ఆదేశం



కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు చేస్తున్నారని హైకోర్టు మండిపడింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయలేదని హైకోర్టులో బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ వేశారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంపిణీకి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి కోర్టును అభ్యర్థించారు. దీనిపై చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను కోర్టు ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు ఆలస్యమైందో చెప్పాలని అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా జితేందర్ రెడ్డి

### సీఎం రేవంత్ సమక్షంలో బాధ్యతల స్వీకరణ

**ఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నేత ఏపీ జితేందర్ రెడ్డికి కీలక బాధ్యతలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించింది.ఈ రోజు ఉదయం ఢిల్లీలోని సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. విభజన అంశాల పరిష్కారం, కృష్ణానదిలో సమాన వాటా, రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల సాధన కోసం పని చేస్తానన్నారు. మరోవైపు స్పోర్ట్స్ అడ్వైజర్ గా రాష్ట్రంలో క్రీడా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని, తెలంగాణను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానన్నారు. 2036లో ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించే అవకాశం భారత దేశానికి వస్తే.. హైదరాబాద్ లోనూ కొన్ని ఈవెంట్ నిర్వహించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన జితేందర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగలేటి శ్రీనివాస రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించాలి

- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100% నమోదు జరిగే విధంగా పగడ్బందీగా చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య
- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మన సాక్షి గొంతుక/మెదక్ ప్రతినిధి

బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వపాఠశాలల విద్యా విధానాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలని పాఠశాలల్లో పనిచేసే సైన్స్, మ్యాక్స్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు గ్రౌండ్ లెవెల్ లెర్నింగ్ పైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని పాఠశాలల్లో అమలు పరచాలని ఈ శిక్షణా కార్యక్రమాలు జులై -02 లోపల జరగాలన్నారు. అన్ని ఆవాస ప్రాంతాల్లో పిల్లలుబడిలో చేరారు అనే విధంగా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్స్ దగ్గర నుండి సర్టిఫికెట్ వచ్చేనెల 7వ తారీకు వరకుసమర్పించాలన్నారుపదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థుల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయుల దగ్గర నుండి తీసుకొని ఈ నెల చివరి వరకు అందజేయాలన్నారు.ఏ విద్యార్థి అయినా చదువు మధ్యలో ఆపేసి ఉన్నట్లయితే అటువంటి వారిని మండల విద్యాశాఖ అధికారులు గుర్తించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. 01 తరగతి నుండి 5, తరగతి నుండి పదవ తరగతులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.పదవ తరగతిలో చేరి వివిధ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న పిల్లలకుప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన అందించాలని తద్వారా సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. వీటికి సంబంధించి జూలై 4వ తారీఖు ఉదయం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ కు విరిగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు10వ తరగతిలోఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక బోధన ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మండల విద్యాశాఖ అధికారులు మెదక్ నర్సాపూర్,కోఆర్డినేటర్లుసుదర్శన్ మూర్తి సతీష్ నవీన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్క కాటుకు తండ్రీకొడుకుల బలి

- భీమిలిలో విషాదం
- కాటు వేసిన రెండు రోజుల తర్వాత డాగ్ మృతి
- వెంటనే చికిత్స కోసం హాస్పిటల్‌లో చేరిన బాధితులు
- అప్పటికే శరీరమంతా వ్యాపించిన రేబిస్



పెంపుడు కుక్క కాటుకు తండ్రీకొడుకులు మృతి చెందారు. దీంతో విశాఖ జిల్లా భీమునిపట్నం (భీమిలి)లో విషాదఛాయలు అలుముకున్నాయి. వారం రోజుల క్రితం నర్సింగరావు(59), కొడుకు భార్గవ్(27)ను తన ఇంట్లో పెంచుతున్న కుక్క కాటు వేసింది. భార్గవ్ నుకు ముక్కు మీద, నర్సింగరావు కాలిపై గాయాలయ్యాయి. వారిని కరిచిన రెండు రోజుల్లో కుక్క చనిపోయింది. వెంటనే అప్రమత్తమైన వారు రేబిస్ వ్యాక్సిన్ వేయించుకున్నారు. అప్పటికే బ్రెయిన్ తో పాటు ఇతర భాగాలకు రేబిస్ సోకడంతో చికిత్స పొందుతుండగా తండ్రి కొడుకు మృతి చెందారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో ఆ ప్రాంతమంతా విషదఛాయలు అలుముకున్నాయి.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మనసాక్షి గొంతుక/ప్రతినిధి మెదక్

జిల్లాను,రాష్ట్రాన్ని,మన దేశాన్ని అంతర్జాతీయంగా మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన జీవసమాజాన్నిఅభివృద్ధి లోనికి తీసుకురావాలి జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద,
మత్తు పదార్థాల విక్రయం, రవాణా చేయడం చట్ట వ్యతిరేకం: ఎస్పీ బాలస్వామి విద్యార్థులు,యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీయువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వయోవృద్ధులు, దివ్యాన్గుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు. ర్యాలీ నిర్వహణ. జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద,జిల్లా ఎస్పీ బాలస్వామి అడిషనల్ ఎస్పీ మహేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా అధికారులు, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం రాందాస్ చౌరస్తా కూడలిలో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం మంభోజిపల్లి లోని గీతా స్కూల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మీ శారద మాట్లాడుతూలి మన మెదక్ జిల్లాను,రాష్ట్రాన్ని,మన దేశాన్ని అంతర్జాతీయంగా మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన జీవసమాజాన్నిఅభివృద్ధి లోనికి తీసుకురావాలనీఏ మందు అయితే మన శరీరాన్ని మనసును నిర్వీర్యం చేస్తుందో హింసకు పురిగొలుపుతుందో అలాంటి దాన్ని మాదకద్రవ్యం కిందే భావించాలని చెప్పారు.గంజాయి,లోకల్ గాఅందుబాటులో ఉంటుందని ఆర్థిక తారతమ్యం లేకుండాపేద ధనిక అనే భేదం లేకుండా క్షణికమైన ఆనందం కోసం ఈ మత్తు పదార్థాలను ఉపయోగించిమీ జీవితం మీ తరాల జీవితం కూడానాశనం చేసుకుంటున్నారని ఒక్కసారి పునరాలోచన చేయాలని








చెప్పారు.మాదకద్రవ్యాల నివారణకు చట్టాలు కఠినంగా ఉన్నాయని నార్కోటిక్ డ్రగ్స్ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుమీకుఅందుబాటులో తెలిసి ఎవరైనా మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న రవాణా చేస్తున్న కలిగి ఉన్న అమ్ముతున్న వాటి నిర్మూలనకు మీ వంతు కర్తవ్యం గా మాకు సమాచారం తెలియజేయాలని,వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.మెదక్ జిల్లాలో కల్లు బాగా అమ్ముతున్నారని వాటిలో కూడా మత్తు పదార్థాలు కలుపుతున్నారనివీటివల్ల కూడా చాలా ప్రమాదకరమని వ్యసనపరులను గుర్తించాలన్నారు.గంజాయి అయితే విచ్చలవిడిగా పంటలు పండిస్తున్నారని మీరందరూ రకరకాల గ్రామీణ ప్రాంత వాసుల నుండి వచ్చారు కాబట్టి మీ అందరికీ ఎక్కడ గంజాయి పడుతుందో తెలిసి ఉంటుందని మీ కుటుంబంలో ఎవరైనా డ్రగ్స్ బానిసలై ఉంటేఅలాంటి వివరాలను మాకు తెలియజేసి వారిని విముక్తులు చేయడంలో సైనికులవలె భారత దేశ పౌరులుగా సాటి మనిషిని మత్తుకు బానిసైపోకుండా రక్షించాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని చెప్పారు.
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూయువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కృంగిపోతానికి, నాడీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షిణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు.
తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు.
ప్రభుత్వం మత్తు పదార్థాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 26 వ తేదీన అంతర్జాతీయ
మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల వినియాగం అలవాటు ఉన్న వ్యక్తుల సమాచారం పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి తెలియ చేయాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యముగా ఉంచుతామని తెలిపారు. ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ
మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాలలో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదన ధ్యేయంగా యువతకు మత్తుపదార్థాలు చాక్లెట్ల తదితర తినుబందారాల రూపంలో అలవాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.పోలీస్ శాఖ తరపున నిత్యం గంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులు విక్రయించే వ్యక్తులపై నిత్యం ఏదో ఒకచోట కేసులు నమోదు చేస్తూనే ఉన్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తే జరిగే అనర్థాలుపై అవగాహన కలిగి వుండాలనీ ఎక్కడైన గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు గాని విక్రయించే వ్యక్తులు వివరాలు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు ,విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రాందాస్ చౌరస్తాలో డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్ రహిత సామాజమే లక్ష్యంగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేపించారు.

# ఏబీవీపి ఆద్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం

**- ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లోఅధిక ఫీజులు వసూలు సందర్భంగా ఏబీవీపి ఆద్వర్యంలో పాఠశాలల బంద్**
**-విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గుచేటు**
**- ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక తీవ్ర**
**-ఇబ్బందులకు గురవుతున్నా విద్యార్థులు**
**-శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్**




రాజేంద్రనగర్/జూన్ 26/ మన సాక్షి గొంతుక

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవిపి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది.దీనిలో భాగంగా ఈ రోజు శంషాబాద్ మండలం లో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ చాకలి మహేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండు అని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్కలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాద్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాద్యాయ పోస్టులు భర్తీ చేయాలని,విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో,ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్,పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆర్కెఎం కో కన్వీనర్ మణికంఠ, రాష్ట్ర ఎస్ఫి కో కన్వీనర్ ప్రదీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల్, పవన్, చరణ్, చందు, సురేష్, చరణ్, శివ, తిరుపతి, దినేష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# బోజ్జ సాయి రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## విజయ డైరీ చైర్మన్ సాయి రెడ్డి కి సన్మానం

మాడ్గుల మన సాక్షి గొంతుక :

మాడుగుల విజయ డైరీ చైర్మన్ గా ఎన్నికైన కొల్కులపల్లి గ్రామానికి చెందిన బోజ్జ సాయి రెడ్డి ని మాడ్గుల మండల నాయకులు బుద వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి ని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. చైర్మన్ గా ఎన్నికైన సాయి రెడ్డిని వారు అభినందించారు.



# ప్రధానమంత్రిగా మోడీ అయిన సందర్భంగా మొక్కు చెల్లించుకున్న వెంకట్ రెడ్డి, రమేష్ ముదిరాజ్

మన సాక్షి గొంతుక / తెలంగాణ జిల్లా బ్యూరో




భారత దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ కాలనీ వాసులు వెంకట్ రెడ్డి , రమేష్ ముదిరాజు లు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తలనీలాలు అర్పించి తన అభిమానులను చాటుకున్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నరేంద్ర మోదీ సేవలు దేశానికి అవసరమని , భారత దేశా ఖ్యాతిని ప్రపంచ దేశాలకు విస్తృత పరిచిన నాయకుడని
కొనియాడారు. దేశ భద్రత, దేశ అభివృద్ధి నరేంద్ర మోదీ తోనే సాధ్యమవుతుందని అలాంటి బలమైన నాయకుడు మోదీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. రానున్న భవిష్యత్తులో మరింత ప్రతి పట్టణం ,పల్లె ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సమగ్ర సముచిత న్యాయం లభిస్తుందన్నారు. సందర్భంగా తిరుమల దర్శనం చేసుకున్న వెంకట్ రెడ్డిని రమేష్ ముదిరాజులను శాలువతో సత్కరించిన తోకల.వినోద్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ,శ్రీరంగపురం శివ,వారిని అభినందించారు.

# చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి





## అంగన్వాడీ కేంద్రం పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని శామీర్పేట్ గ్రామంలోని అంగన్వాడీ-%××% కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం సందర్శించి,పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి, చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని,నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు,ఆకుకూరలతో శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు.అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి,కేంద్రంలోనూ,ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు.కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి,కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని,ప్రతిరోజూ గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు సక్రమంగా అందించాలని అన్నారు.కేంద్రంలోని బలహీనంగా ఉన్న పిల్లల బరువు, ఎత్తు కొలతలను పరిశీలించి,ప్రతి వారం చిన్నారుల బరువు కొలతలను ఎంతో జాగ్రత్తగా సరైన విధంగా నిర్వహించాలని,ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు.సీడీపీఓలు,సూపర్వైజర్ లు ఈ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి,పరిశీలించాలని,అలాగే పిల్లల బరువు,ఎత్తు కొలతలు వంద శాతం ఉండే విధంగా చూడాలని సూచించారు.అదే విధంగా బలహీనంగా ఉన్న చిన్నారుల తల్లులతో మాట్లాడి,వారికి తగిన సూచనలు చేశారు.కేంద్రంలో అందించే ఆహారంతో పాటు ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసుకోవాలని ఆరోగ్య లక్ష్మీ తల్లులకు సూచించారు.బలహీనంగా ఉన్న చిన్నారులకు ఆశాలు,అంగన్వాడీలు బలమైన ఆహారాన్ని అందించి, తగిన విధంగా వారిని ఆసుపత్రిలో చూపించాలని తెలిపారు.ఈ పర్యవేక్షణలో ఆయన వెంట డీడబ్ల్యూఓ జయంతి, సీడీపీఓ రమాదేవి,అంగన్వాడీ టీచర్ స్వరూప,సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉల్లెంగుల రాజు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

భారతీయ జనతా యువమోర్చ జనగామ జిల్లా సంస్థగత నిర్మాణంలో భాగంగా బీజేవైఎం జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షులు జంగా రాజా వెంకట నర్సింహా రెడ్డి బుదవారం ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడతా విద్యార్థి నాయకునిగా ఎన్నో ఉద్యమాలు చేసి నిరుపేద విద్యార్థుల పక్షాన కొట్లాడి పోలీస్ కేసులను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి ఊల్లెంగుల రాజు అని అన్నారు.ఇప్పుడు ప్రజల పక్షాన పోరాడుతూ,అదేవిధంగా బీజేవైఎం బలోపేతానికి కృషి చేయాలని రాజుని బీజేవైఎం ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఉన్న జిల్లా బాధ్యులు వారి సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు తెలిపారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకానికి బాధ్యతయుతంగా పని చేస్తానని తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఏబీవీపీ పాఠశాలల బంద్ విజయవంతం







మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పాఠశాలల బంద్ విజయవంతం చేయడం జరిగిందని జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలన్నీ ముందు రోజే విద్యార్థులకు నోటీసులు పంపించి బంద్ ని తెలిపారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలన్నీ బైకాట్ చేయడం జరిగింది అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి స్కావెంజర్స్ ని,అలాగే యం.ఇ.ఓ లని నియమించాలని,విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు.అలాగే ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను అరికట్టాలని వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పై సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని అన్నారు.లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి కార్తీక్,నితీష్, వంశీ,హర్షవర్ధన్,అరుణ్,వీరేందర్, మహేందర్,సందీప్ అరవింద్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమ నేత ఆకుల పెంటయ్య గారి త్యాగం వృధా కాదు




- నేడు కార్మిక ఉద్యమ నేత ఆకుల పెంటయ్య గారి 12వ వర్ధంతి సభ
- సిపిఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

అమరుడు కామ్రేడ్ ఆకుల పెంటయ్య గారి త్యాగం వృధా కాదని వారి జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు.జనగామ పట్టణంలో గ్రెయిన్ మార్కెట్ మొదటి గేట్ దగ్గర ఆకుల పెంటయ్య గారి 12వ వర్ధంతి సభ ఉదయం 10 గంటలకు ఉంటుందని ఈ సభకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని జోగు ప్రకాష్ తెలిపారు.జనగామ పట్టణంలో కార్మిక వ్యవస్థాపకులుగా కార్మిక ఉద్యమం కోసం అనునిత్యం హమాలి కార్మికుల కోసం పోరాడినటువంటి మహెూన్నతమైనటువంటి వ్యక్తి.సిపిఎం పార్టీలో అలుపెరుగైనటువంటి ఉద్యమ కారునిగా మున్సిపల్ వైస్ చైర్మన్ గా ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించినటువంటి మహనీయుడు కామ్రేడ్ ఆకుల పెంటయ్య అని కొనియాడారు.అంతేకాదు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పని చేసినటువంటి మహెూన్నత వ్యక్తి అని అన్నారు.కాబట్టి జనగామ పట్టణ హమాలి కార్మికులు పార్టీ సభ్యులు శ్రేయోభిలాషులు అందరూ ఈ సభకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



ఢిల్లీలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ని వెస్ట్రేన్ కోర్ట్ హెూటల్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్.ఈ కార్యక్రమంలో అంబెద్కర్,వినయ్ పటేల్,సందీప్ యాదవ్,నంద కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

## ప్రవక్త డాక్టర్ పాల్సన్ రాజు తో ఆశీర్వాదం తీసుకున్న ఎం.ఎల్.సి తీన్మార్ మల్లన్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి/కరుణాపురం/జూన్ 26:

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో పట్టభద్రుల ఎం.ఎల్.సి గా ఎన్నికైన తీన్మార్ మల్లన్న మినిస్ట్రీస్ ఫౌండర్ ప్రవక్త రెవ డాక్టర్ సంగాల పాల్సన్ రాజు,సొసైటీ జనరల్ సెక్రటరీ రెవ డాక్టర్ జయప్రకాశ్ గోపు లతో బుధవారం ప్రత్యేక ప్రార్థన చేయించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆసియా ఖండంలో అతిపెద్ద చర్చి కరుణాపురం నిర్మించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.మందిర నిర్మాణానికి కారకులైన డాక్టర్ సంగాల పాల్సన్ రాజు,డాక్టర్ జయప్రకాష్ గోపులను అభినందించారు.మందిరానికి అవసరమైన సహకారం అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా మల్లన్న ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంగాల యిర్మీయా,సునీల్ రవిపాల్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ నూతన డీసిపి రాజామహేంద్ర నాయక్ ను గిరిజన జిల్లా నాయకులు కొర్ర రాజేందర్ నాయక్,కిరణ్ నాయక్,ధర్మ భిక్షం లు మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లాలో ఉన్న సమస్యలు మరియు గిరిజన అభివృద్ధి,జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజనుల స్థితి గతుల గురించి డీసీపీ తో చర్చించారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ

# జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా,ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



మిషన్ పరివర్తన అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**- యువత,పిల్లలందరూ మత్తుకు దూరంగా ఉండాలి**

**- మత్తు పదార్థాల వాడకం, క్రయవిక్రయాల సమాచారం టోల్ ఫ్రీ నంబర్ -14446 లో అందించాలి**

**- మత్తు పదార్థాల వాడకం,క్రయవిక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**- అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా,ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూ పార్క్ వద్ద గల కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్,ఏసీపీలు అంకిత్ కుమార్ శంఖ్వార్,భీం శర్మ, నర్సయ్యలు,డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము,డీఎంహెచ్ఓ హరీష్ రాజ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ జూన్ 26 మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్న వేళ వాటిని అరికట్టడానికి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,మత్తు పదార్థాలకు బానిసైతే సమాజానికి చాలా ప్రమాదమని,ప్రధానంగా ఈ మాదకద్రవ్యాలు మనిషి యొక్క ఆలోచనా పరిజ్ఞానం,ఆలోచించే విధానం తగ్గిపోతాయని,దీంతో వ్యక్తి యొక్క ఆలోచనా పరిపక్వతను, సామర్థ్యాన్ని హరించేస్తాయని పేర్కొన్నారు.దేశంలో మొత్తం నాలుగు కోట్ల మంది ఈ మత్తుకు బానిస అయ్యారని తెలిపారు.అదే విధంగా మద్యపానం,ధూమపానం కూడా దీని కిందకు వస్తాయని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఇలాంటి బానిసత్వం నుంచి బయటకు రావాలని సూచించారు.ఇందుకోసం మనందరం సమిష్టిగా కృషి చేయాలని,ఎవరైనా ఈ మత్తు పదార్థాలను ఉపయోగించిన,క్రయవిక్రయాలు చేసినా తమ దృష్టికి తీసుకురావాలని,అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే దీనిపై సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికంతో పాటు సత్కరిస్తామని తెలిపారు.మాదకద్రవ్యాల వాడకం అనేది చాలా తీవ్రమైన సమస్యని, ఇది ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలకు కూడా విస్తరించిందని,గ్రామీణ యువకులు ఈ మత్తు పదార్థాలకు బానిస అవ్వకూడదని,సినిమాల్లో చూపించిన విధంగా చెడును అనుకరించొద్దని,మంచిని మాత్రమే తెలుసుకోవాలని అన్నారు.మత్తుకు పిల్లలందరూ దూరంగా ఉండాలని కోరారు.అలాగే జిల్లాలో చాలా చోట్లలో ధూమపానం ఎక్కువగా ఉందని,దీని వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్,పొగాకు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని,ఇలాంటి చెడు అలవాట్లకు అందరూ దూరంగా ఉండాలని,దీనికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు.అలాగే అన్ని మండల కార్యాలయాల్లో ప్రతి ఒక్క విద్యాసంస్థలో ఈ టోల్ ఫ్రీ నంబర్ - 14446 ను ప్రదర్శించాలని,దీనిపై విస్తృత స్థాయి ప్రచారం గావించి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.



మిషన్ పరివర్తన పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్,డీసీపీ,అధికారులు

అనంతరం డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ.......

మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం ప్రతిజ్ఞ చేయాలని,జిల్లాలో మత్తు పదార్థాల నిషేధానికి కృషి చేయాలని,ప్రతి బడిలో వారంలో ఒకరోజు విద్యార్థుల బ్యాగ్ లను తనిఖీ చేయాలని,గుట్కా, గంజాయి,మద్యపానం,బెట్టింగ్, పేకాట ఇవన్నీ కూడా దీని కిందికి వస్తాయని,పిల్లల పట్ల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లల్లో ఏమైనా మార్పు కనిపిస్తే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు.

అనంతరం ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా కలెక్టర్,డీసీపీ,ఏసీపీలు, ఇతర అధికారులు,విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.అదే విధంగా సెల్ఫీ పాయింట్,సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగా మాదకద్రవ్యాల నిషేధానికి మిషన్ పరివర్తన కింద పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్,డీసీపీ,ఏసీపీలు,ఇతర అధికారులు మిషన్ పరివర్తన కింద స్థానిక చౌరస్తా నుంచి నెహ్రూ పార్క్ వరకు మానవహారం ఏర్పాటు చేసి, కామాక్షి ఫంక్షన్ హాల్ కు అవగాహన ర్యాలీని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ప్రభావతి,రిసోర్స్ పర్సన్ డా.సిద్ధా రెడ్డి,ఎఫ్ఆర్వో,కమ్యూనిటీ మొబిలైజర్,సీడీపీఓలు,ఎస్ఐలు, సీఐలు,సఖి సిబ్బంది,ఆశాలు, ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు,వివిధ పాఠశాలల,కళాశాలల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



పట్టుబడ్డ గంజాయితో పాటు నిందితున్ని చూపుతున్న పోలీసులు

## గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నేరస్థున్ని అరెస్టు చేసిన జనగామ పోలీసులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

బుధవారం సాయంత్రం జనగామ పట్టణంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో యశ్వంతపూర్ గ్రామ సమీపంలోని రేణుక ఎల్లమ్మ టెంపుల్ వద్ద ఇద్దరు వ్యక్తులు స్ప్లెండర్ బైక్ పై అనుమానాస్పదంగా కనిపించడం తో వారిని పోలీసులు పట్టుకోగా వారి వద్ద గంజాయి దొరికిందని జనగామ పోలీసులు తెలిపారు.నిందితులను విచారించగా వారు జనగామ పట్టణంకు చెందిన వారని,ఇద్దరిలో ఒకరు మైనర్ గా గుర్తించామని,వారి వద్ద 700 గ్రాముల గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు.పట్టుబడ్డ గంజాయి యొక్క విలువ 15 వేల రూపాయలు వుంటుందని వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వారి పై జనగామ సి.ఐ రఘుపతి రెడ్డి ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పోలీసులు ఒక ప్రకటన లో తెలిపారు.

## జీడి గడ్డ తండాకు బిటి రోడ్డు పనులు ప్రారంభించేది ఇంకెన్నాళ్ళు.?

**గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 1.20 కోట్ల నిధులు మంజూరు**

**పాలకులు మారిన... తండాల అభివృద్ధి మాత్రం శూన్యం.**

**ఇంకెన్నాళ్లు ఈ రొడ్డుతో పరేషాన్ అంటూ ఆగ్రహం**

మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతినిధి:-

గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామానికి చెందిన జీడి గడ్డ తండాకు బిటి రోడ్డు నిర్మాణానికి 1.20 కోట్ల నిధులు మంజూరు చేశారు. అంతలోనే శాసనసభ ఎన్నికల కోడ్ కూసింది . ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కావడంతో రోడ్డు పనులు పెండింగ్ లో పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన మొదలైన జీడిగడ్డ రోడ్డు మరమ్మతుల పై ఊసే లేదని తండవాసులో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చినుకు పడితే ప్రధాన రహదారి పై కాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని విద్యార్థులు ఉద్యోగులు రైతులు వాపోతున్నారు. రైతులు పండించిన పంటలు, అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఉన్న ప్రాంతాలకు తరలి వెళ్లే క్రమంలో గుంతల మయంగా మారిన రోడ్డుతో వాహనాలు ధ్వంసం అవుతున్నాయని ,దీంతో తండా వైపు ఎవ్వరు రావడంలేదని దిగులు చెందుతున్నారు.షాద్ నగర్ శాసనసభ సభ్యులు విర్ల పల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనులు ప్రారంభం అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని తండావాసులు విజ్ఞప్తి చేశారు.



## అతి తక్కువ ఫీజ్ తో సీజరింగ్ తల్లి బిడ్డ క్షేమం.

**డాక్టర్ స్మిత రాంరాజ్ గారి లిమ్స్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం**

మన సాక్షి గొంతుక /శంషాబాద్

శంషాబాద్ మున్సిపాలిటీలోని లిమ్స్ హాస్పిటల్ ప్రైవేట్ ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీ కి అతి తక్కువ ఖర్చుతో డాక్టర్ స్మిత రాంరాజ్ గారి ఆధ్వర్యంలో సిజేరియన్ తో చేశారు. దీంతో ఆ జంట లిమ్స్ హాస్పిటల్ యజమాన్యాన్ని అభినందించి ప్రశంసించారు.ఈ రోజుల్లో వైద్యం అంటేనే ఎంతో ఖర్చుతో కూడుకుంది. డబ్బులు లేనిదే డాక్టర్ నాడీ కూడా పట్టని రోజులు అయినా నేనున్నానంటున్నారు లిమ్స్ ఆస్పత్రి యజమాన్యులు.ఆర్థికంగా బాధపడుతున్న చాలా కుటుంబాలల్లో అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని అభినందించారు. గతంలో కూడా చాలామందికి ఉచిత సేవలు అందించారని భవిష్యత్తులో కూడా ఆర్థిక స్తోమత లేని కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు.





# టీమిండియాలో మార్పులు

- యశస్వీకి సెమీస్‌లో చోటు.. జడేజాపై వేటు?
- జట్టు ఎంపికలో రోహిత్‌కు కష్టాలు

టీ20 ప్రపంచకప్ తుది అంకానికి చేరుకుంది. మరికొద్ది గంటల్లో రెండు సెమీఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ పోటీ పడుతుండగా.. రెండో మ్యాచ్‌లో భారత్, ఇంగ్లాండ్ తలబడనున్నాయి. గయానా వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగే సెమీఫైనల్ మ్యాచ్ కోసం టీమిండియా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఈ మ్యాచ్‌కు ముందుగా టీమిండియా జట్టులో కీలక మార్పులు ఉండొచ్చనన్న వస్తున్నాయి. టోర్నీలో ఓపెనింగ్ జోడి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పెద్దగా అంచనాలు అందుకోలేదు. అంతేకాకుండా విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో వరుసగా ఫెయిల్ అవుతూనే వచ్చాడు. దీంతో విరాట్ కోహ్లీ స్థానంలో యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈ టోర్నీలో ఇప్పటిదాకా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని టీమిండియా.. కీలకమైన సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌తో తలబడనుంది. 2022లో ఇదే టీమ్‌తో తలబడిన టీమిండియా.. ఆ టోర్నీలో ఘోర ఓటమిపాలైంది. దీంతో ఈసారి రివేంజ్ తీర్చుకోవాలని కసితో ఉంది రోహిత్ సేన. అందుకే స్ట్రాంగ్ ప్లేయర్స్‌తో బరిలోకి దిగాలని ప్రణాళికలు రచిస్తోంది. ఓపెనింగ్‌లో కోహ్లీ పూర్తిగా పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. మొన్న ఆసీస్‌పై కూడా విరాట్ డకౌట్ అయ్యాడు. టోర్నీ ఇది అతడికి రెండో డక్. ఇప్పటివరకు కోహ్లీ కేవలం 11 యావరేజ్‌తో కేవలం 66 పరుగులే చేశాడు. కాబట్టి కోహ్లీని ఎప్పటిలానే మూడో స్థానంలో దింపి.. జైస్వాల్‌ను ఓపెనర్‌గా బరిలోకి దింపనున్నారట. ఆల్ రౌండర్ శివమ్ దూబే స్థానంలో జైస్వాల్ తుది జట్టులోకి వచ్చే అవకాశముందట. ఈ ఒక్క మార్పు మినహా.. మిగతా టీం.. సేమ్ టూ సేమ్ కొనసాగనుంది.




**టీమిండియా జట్టు(అంచనా):**
రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సూర్య కుమార్ యాదవ్, శివమ్ దూబే/యశస్వి జైస్వాల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా



# వరుణ గండం

- రెండో సెమీస్‌లో భారత్, ఇంగ్లండ్ ఢీ
- మ్యాచ్ సమయంలో వర్షం కురిసే అవకాశం
- మ్యాచ్ రద్దయితే ఫైనల్‌కు భారత్

వరుస విజయాలతో ముందుకు సాగుతున్న భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచ కప్ 2024 ట్రోఫీని అందుకోవడానికి మరో రెండు అడుగుల దూరంలో ఉంది. ఇప్పటివరకు ఒక్క ఓటమి లేకుండా భారత జట్టు సెమీ ఫైనల్ కు చేరుకుంది. గురువారం (జూన్ 27) గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో జరిగే టీ20 ప్రపంచ కప్ 2024 రెండవ సెమీఫైనల్‌లో రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు ఇంగ్లాండ్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్‌ను వర్షం దెబ్బకొట్టే అవకాశముంది. మ్యాచ్ స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10:30 గంటలకు (IST రాత్రి 8 గంటలకు భారత్ లో) ప్రారంభం కానుంది. అయితే, వర్షం పడితే ఏమవుతుందనేది అభిమానుల మదిలో మెదులుతున్న ప్రశ్న..!

**సెమీ ఫైనల్ పై భారీ వర్షం కురిసే అవకాశం**

ఆక్యూ వెదర్ రిపోర్టుల ప్రకారం.. గయానాలో గురువారం ఉదయం 88% వర్షం, 18% ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది. ట్రినిడాడ్ అండ్ టొబాగోలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య తొలి సెమీఫైనల్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం రిజర్వ్ డే ఉంచబడింది కానీ, భారత్‌ఇంగ్లండ్ మధ్య జరిగే రెండవ సెమీఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే లేదు. వర్షం ఆటకు అంతరాయం కలిగిస్తే, ఫలితం పొందడానికి ప్రయత్నించడానికి అదనంగా 250 నిమిషాల అదనపు సమయం ఇవ్వనున్నారు.

**మ్యాచ్ రద్దు అయితే ఏమవుతుంది?**

అదనపు సమయంలో కూడా మ్యాచ్ ఆడటం కుదరకపోతే ఏమవుతుంది? ఒక్క బంతి కూడా వేయకుండానే వర్షం కారణంగా మ్యాచ్‌ను రద్దు చేస్తే, సెమీ ఫైనల్‌కు ఎవరు వెళ్తారనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న. ఇదే జరిగితే సూపర్ 8 రౌండ్‌లో భారత్ తన గ్రూప్ లో అగ్రస్థానంలో నిలిచింది కాబట్టి భారత జట్టు ఫైనల్స్‌కు చేరుకుంటుంది. మరోవైపు ఇంగ్లండ్ జట్టు గ్రూప్ 2లో రెండో స్థానంలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇంగ్లండ్ అభిమానులు గుండెలు పగిలిపోతాయ్ కావచ్చు.. ఇంగ్లిష్ జట్టు మరోసారి ట్రోఫీని గెలుచుకోలేకపోతుంది. వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలవాలన్న వారి కల చెదిరిపోతుంది.

**భారత్, దక్షిణాఫ్రికా నంబర్-1గా ఉన్నాయి..**

సూపర్ 8 గ్రూప్ 1లో భారత్ మొదటి స్థానంలో నిలిచింది. ఆఫ్ఘనిస్థాన్ రెండో స్థానంలో, ఆస్ట్రేలియా మూడో స్థానంలో, బంగ్లాదేశ్ నాలుగో స్థానంలో నిలిచాయి. మరోవైపు గ్రూప్ 2లో దక్షిణాఫ్రికా నంబర్‌వన్‌గా నిలిచింది. ఆఫ్ఘనిస్థాన్‌తో సెమీ ఫైనల్ లో తలపడనుంది. బంగ్లాదేశ్‌ను ఓడించడం ద్వారా ఆఫ్ఘన్ జట్టు బంగ్లాదేశ్‌ను మాత్రమే కాకుండా ఆస్ట్రేలియాను కూడా టోర్నీ నుంచి ఔట్ చేసింది. వర్షం కారణంగా రెండు సెమీ ఫైనల్స్ రద్దు అయితే ఇప్పటివరకు ఎక్కువ విజయాలతో ఉన్న భారత్, సౌతాఫ్రికాలు ఫైనల్ కు చేరుకుంటాయి. ఫైనల్ కూడా వర్షం కారణంగా రద్దు అయితే, ఇరు జట్లను విజేతలుగా ప్రకటిస్తారు.

# అందరూ ఆల్‌రౌండర్లే

- ఇంగ్లండ్ ను తక్కువ అంచనా వేస్తే ఇంటికే
- ఫామ్ లోకి వచ్చేసిన బట్లర్

టీ20 వరల్డ్ కప్ 2024 క్లైమాక్స్‌కు చేరింది. న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి జట్లు తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాయి. ఇక సూపర్ 8 దశలో సంచలనాలు నమోదయ్యాయి. ఆస్ట్రేలియాను అఫ్గానిస్థాన్ ఇంటికి పంపి సెమీఫైనల్స్‌కు చేరింది. అందరూ ఊహించినట్లుగానే భారత్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా కూడా సెమీస్‌కు అర్హత సాధించిచాయి. గురువారమే రెండు సెమీ ఫైనల్స్ జరగనున్నాయి. తొలుత దక్షిణాఫ్రికా వర్సెస్ అఫ్గానిస్థాన్ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది. రికార్డులు, బలబలాల పరంగా చూస్తే భారత్‌ఇంగ్లండ్ సమవుజ్జీలే. టీ20 ఫార్మాట్ లో ఇప్పటివరకు ఇరు జట్లు 23 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. భారత్ 12 మ్యాచ్‌ల్లో, ఇంగ్లిష్ జట్టు 11 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఇక టీ20 వరల్డ్ కప్‌లో ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో చెరో రెండు విజయాలు సాధించాయి. అయితే గత టీ20 వరల్డ్ కప్ 2022లో భారత్‌ఇంగ్లండ్ మధ్య జరిగిన మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. 16 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఇంగ్లిష్ జట్టు ఘన విజయం సాధించి టీమిండియాను ఇంటికి పంపింది. ఈ నేపథ్యంలో రోహిత్ సేనకు మరోసారి షాక్ ఇవ్వడానికి ఇంగ్లండ్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జట్టు నిండా భారీ హిట్టర్లతో నింపనుంది. భారత్‌తో జరిగే సెమీస్‌లో ఫిలిప్ సాల్ట్‌తో కలిసి జోస్ బట్లర్ ఇన్నింగ్స్ ప్రారంభించనున్నాడు. వీరిద్దరు విధ్వంసానికి మారుపేరు. తాజాగా బట్లర్ సూపర్ ఫామ్‌లోకి వచ్చాడు. ఆ తర్వాత బెయిర్‌స్టో, హ్యారీ బ్రూక్, మొయిన్ అలీ బరిలోకి దిగనున్నారు. ఈ ముగ్గురు ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపుతిప్పగలరు. ఆ తర్వాత ఇన్నింగ్స్‌ను ఘనంగా ముగించడానికి లివింగ్‌స్టోన్, సామ్ కరన్ రెడీగా ఉన్నారు. ఇలా టాప్ 7లో అందరూ మోన్‌స్టర్సే ఉన్నారు. అప్పటికీ ఇంగ్లండ్ వికెట్లు కోల్పోతే క్రిస్ట్ జోర్డాన్, జోఫ్రా ఆర్చర్ కూడా బ్యాటుకు పనిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ఆటగాళ్లంతా బ్యాటుతో పాటు బంతితోనూ మ్యాచ్‌ను మలుపుతిప్పగలరు. ఇక స్పిన్ బాధ్యతలను ఆదిల్ రషీద్ చూసుకోనున్నాడు. ఈ టోర్నీలో రషీద్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. టోప్లేతో పాటు ఆర్చర్ కొత్తబంతిని అందుకోనున్నాడు. ఇక మూడో పేసర్‌గా క్రిస్ జోర్దాన్ లేదా మార్క్‌వుడ్‌లో ఒకరికి అవకాశం ఇవ్వనున్నారు.




**ఇంగ్లండ్ తుది జట్టు (అంచనా)**
జోస్ బట్లర్ (కెప్టెన్), ఫిలిప్ సాల్ట్, జానీ బెయిర్‌స్టో, హ్యారీ బ్రూక్, మొయిన్ అలీ, లివింగ్‌స్టోన్, సామ్ కరన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, క్రిస్ జోర్డాన్/మార్క్‌వుడ్, టోప్లే.

# ఇక మహిళల ధనాధన్

**ఆసియా కప్ షెడ్యూల్ (వేదిక- దంబుల్లా)**

- జులై 19: యూఏఈ vs నేపాల్
- జులై 19: భారత్ vs పాకిస్థాన్
- జులై 20: మలేషియా vs థాయిలాండ్
- జులై 20: శ్రీలంక vs బంగ్లాదేశ్
- జులై 21: భారత్ vs యూఏఈ
- జులై 21: పాకిస్థాన్ vs నేపాల్
- జులై 22: శ్రీలంక vs మలేషియా
- జులై 22: బంగ్లాదేశ్ vs థాయిలాండ్
- జులై 23: పాకిస్థాన్ vs యూఏఈ
- జులై 23: భారత్ vs నేపాల్
- జులై 24: బంగ్లాదేశ్ vs మలేషియా
- జులై 24: శ్రీలంక vs థాయిలాండ్
- జులై 26: సెమీ ఫైనల్ 1
- జులై 26: సెమీ ఫైనల్ 2
- జులై 28: ఫైనల్

మహిళల టీ20 ఆసియా కప్ 2024 షెడ్యూల్ వచ్చేసింది. శ్రీలంకలో జరిగే ఈ టోర్నీ షెడ్యూల్‌ను ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) మంగళవారం ప్రకటించింది. జులై 19న ప్రారంభం కానున్న ఈ టోర్నీలో మొదటి రోజు రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లో యూఏఈతో నేపాల్ తలపడనుంది. అదే రోజున హైవోల్టేజ్ మ్యాచ్ భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. జులై 28 వరకు సాగే ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు బరిలోకి దిగనున్నాయి. ఈ జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. ఆయా గ్రూప్‌ల్లో టాప్ 2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌ఏలో భారత్, పాకిస్తాన్, యూఏఈ, నేపాల్ ఉన్నాయి. అలాగే గ్రూప్‌బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, మలేసియా ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. కాగా, అన్ని మ్యాచ్‌లు శ్రీలంకలోని దంబుల్లాలో జరగనున్నాయి. గ్రూప్ దశలో భారత్.. పాకిస్థాన్‌తో జులై 19న, యూఏఈతో జులై 21న, నేపాల్‌తో జూలై 23న తలపడనుంది. జులై 26న సెమీఫైనల్ 1, 2 జరగనున్నాయి. ఇక జులైన 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత్ మ్యాచ్‌లన్నీ రాత్రి 7 గంటలకు ప్రారంభంకానున్నాయి.

## ఫైనల్స్‌కు ఎవరు చేరినా చరిత్రే




- తొలి సెమీస్‌లో అఫ్గనిస్తాన్‌తో సౌతాఫ్రికా ఢీ
- ఒక్కసారి కూడా ఫైనల్స్‌కు చేరని ప్రొటిస్
- ఐసీసీ టోర్నిలో తొలి మేజర్ కప్ కోసం అఫ్ఘన్స్ ఆరాటం

టీ20 ప్రపంచకప్‌లో ముచ్చటగా మూడోసారి సెమీ ఫైనల్ చేరిన దక్షిణాఫ్రికా ఈసారి గతంలో మాదిరి పొరపాట్లకు తావివ్వకూడదని పట్టుదలగా ఉంది. 2009, 2014లలో సెమీస్‌లోనే వెనుదిరిగి అపఖ్యాతిని మూటగట్టుకున్న ప్రొటిస్ జట్టు ఎలాగైనా ఫైనల్ చేరాలని పట్టుదలగా ఉంది. ఇక ఈ విజయంతో టోర్నీలో ముందుకు సాగే అవకాశం దక్కించుకున్న సౌతాఫ్రికా.. గురువారం నాటి తొలి సెమీ ఫైనల్లో అఫ్గనిస్తాన్‌తో తలపడనుంది. ఊహించని రీతిలో బంగ్లాదేశ్‌ను ఓడించి తొలిసారి వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరిన రషీద్ ఖాన్ బృందంతో అమీతుమీ తేల్చుకోనుంది. ట్రినిడాడ్‌లోని బ్రియన్ లారా స్టేడియం ఇందుకు వేదిక. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. టోర్నీ ఆరంభం నుంచి సౌతాఫ్రికా అద్భుతంగా ఆడిందన్న ఈ కంగారూ క్రికెటర్.. రీజా హెండ్రిక్స్, హెన్రిచ్ క్లాసెన్‌తో పాటు స్పిన్ దళం మ్యాజిక్ చేసిందని కొనియాడాడు. ముఖ్యంగా హెండ్రిక్స్ సూపర్‌గా ఆడుతున్నాడని.. అఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌లో అతడు అదరగొట్టి ఫైనల్‌కు చేర్చుతాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ కెప్టెన్సీ నైపుణ్యాలు అమోఘమన్న బ్రాడ్ హాగ్.. ప్రొటిస్ జట్టు అన్ని విభాగాల్లో సమతూకంగా ఉందన్నాడు. అలాగే అఫ్ఘనిస్థాన్ సైతం అన్ని విధాల బలంగా ఉంది... స్పిన్, పాస్ట్ బౌలింగ్ లో ఆ జట్టుదే ఒకింత పై చేయి... ఈసారి ఫైనల్స్ కు చేరి చరిత్ర సృష్టించాలని రషీద్ సేన భావిస్తున్నది.. సౌతాఫ్రికా సెమీస్‌లో గనుక అఫ్గనిస్తాన్‌ను ఓడిస్తే ఈసారి టైటిల్ వాళ్లదేనంటూ బ్రాడ్ హాగ్ జోస్యం చెప్పాడు.

# డక్‌వర్త్ లూయిస్ రూపకర్త మృతి!



డక్‌వర్త్ క్రికెట్ గణాంక నిపుణుడు, డక్‌వర్త్ లూయిస్ స్టెర్న్ (డీఎల్ఎస్) పద్ధతి సహ సృష్టికర్త ఫ్రాంక్ డక్‌వర్త్ మృతి చెందారు. ఆయన వయసు 84. వృద్ధాప్య సమస్యలతో జూన్ 21న ఫ్రాంక్ డక్‌వర్త్ తుదిశ్వాస విడిచారు. డక్‌వర్త్ మరణవార్త కాస్త ఆలస్యంగా బయటకు వచ్చింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఆయన మరణ వార్తను ధ్రువీకరించింది. ఫ్రాంక్ డక్‌వర్త్ మరణం పట్ల క్రికెటర్లు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగించిన సందర్భాల్లో డీఎల్ఎస్ పద్ధతి ద్వారా ఫలితాన్ని నిర్ణయిస్తారన్న విషయం తెలిసిందే. టోనీ లూయిస్‌తో కలిసి డీఎల్ఎస్ పద్ధతిని ఫ్రాంక్ డక్‌వర్త్ రూపొందించారు. డీఎల్ఎస్ పద్ధతిని ఐసీసీ 1997లో తొలిసారిగా అమలు చేసింది. వర్షప్రభావిత మ్యాచ్‌ల్లో లక్ష్యాల్ని నిర్ణయించడానికి 2001లో డీఎల్ఎస్ పద్ధతిని ఐసీసీ ప్రామాణికంగా తీసుకుంది. అయితే ఈ డీఎల్ఎస్ పద్ధతిలో ఆస్ట్రేలియాకు చెందిన గణాంక నిపుణుడు స్టీవెన్ స్టెర్న్ కొన్ని మార్పులు చేశారు. ఆ తర్వాత ఈ పద్ధతికి డక్‌వర్త్ లూయిస్ స్టెర్న్ (డీఎల్ఎస్)గా నామకరణం చేశారు. లూయిస్ 2020లో కన్నుమూయగా తాజాగా ఫ్రాంక్ డక్‌వర్త్ తుదిశ్వాస విడిచారు. 2014లో ఫ్రాంక్ డక్‌వర్త్ క్రికెట్‌కు దూరమయ్యారు. 2014లో పదవీ విరమణ చేసే ముందువరకు ఐసీసీలో కన్సల్టెంట్ స్టాటిస్టిషియన్‌గా ఉన్నారు. అతను క్రీడకు చేసిన సేవలకు 2010లో 'ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్' మెంబర్ ఆఫ్ గౌరవాన్ని అందుకున్నారు. ఫ్రాంక్ డక్‌వర్త్ మరణించినా అతడి పేరు మాత్రం క్రికెట్ చరిత్రలో మిగిలిపోనుంది.



# ఆమెకు 43



టాలీవుడ్‌లో ఇష్టం సినిమాతో 20 ఏళ్ల క్రితం అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రియా శరన్. ఈ అమ్మడు టాలీవుడ్ తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ చివరకు హాలీవుడ్ లో కూడా సినిమాలు చేసి మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. నాలుగు పదుల వయసు కు చేరుకున్న కూడా ఈ అమ్మడి అందాల ఆరబోత తగ్గడం లేదు. పెళ్లి చేసుకుని తల్లి కూడా అయిన శ్రియా ఈ మధ్య కాలంలో వరుసగా సినిమాలు చేస్తూనే ఉంది. ఇంకా కూడా హీరోయిన్ స్థాయి సినిమాలను ఈమె చేస్తూ వస్తుంది. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తే ఎంతటి హీరోలు అయినా ఈమెతో రొమాన్స్ చేసేందుకు ఆసక్తి చూపించ కుండా ఉంటారా చెప్పండి. తాజాగా మరోసారి శ్రియా సరన్ అందాల ఆరబోత ఫోటోలతో కుమ్మేసింది. క్లీ వేజ్ షో తో పాటు నడుము అందాలను చూపిస్తూ థైస్ ను ఎక్స్ ఫోజ్ చేస్తూ ఇచ్చిన ఫోటోలకు ఫోజ్ లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేయడం వల్ల ఈ అమ్మడు ఇంకా మోస్ట్ వాంటెడ్ అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా స్టార్ హీరోలతో నటించే అవకాశాలు రాకున్నా కూడా సీనియర్ హీరోలతో, అప్పుడప్పుడు ఐటెం సాంగ్స్ లో, ముఖ్య పాత్రల్లో నటించడం ద్వారా ఈ అమ్మడు ఇంకా బిజీ బిజీగానే ఉంది.

# తండేల్ రిలీజ్ డేట్ ఫిక్స్

చందు మొండేటి దర్శకత్వంలో అక్కినేని నాగచైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా తండేల్. సినిమాలో నాగచైతన్య సరసన మరోసారి సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోంది. హీరో అనుకోకుండా పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించి., మళ్లీ ఇండియాకి తిరిగి రావడానికి ముందు దాదాపు రెండేళ్ల జైలు జీవితం గడిపిన రాజు నిజ జీవిత కథని ఆధారంగా చేసుకుని ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమాకు సంబంధించి తాజాగా శ్రీకాకుళంలో సినిమా షెడ్యూల్ ను పూర్తి చేసుకుంది. ఇకపై తరచుగా సినిమా రిలీజ్ అయ్యేంతవరకు చిత్రం నుండి వరుస అప్డేట్స్ రానున్నట్లు జిఏ 2 పిక్చర్స్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా తెలిపింది. ఈ సినిమాకు ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ సంగీత బాణీలను అందిస్తున్నాడు. తండేల్ సినిమాను జిఏ 2 పిక్చర్స్ పతకం పై బన్నీ వాసు నిర్మిస్తున్నాడు. అలాగే ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఈ సినిమాకు సమర్పక్కులుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ సినిమా రిలీజ్ డేట్ డిసెంబర్ 20న ఫిక్స్ చేశారు. చాలా రోజుల తర్వాత నాగచైతన్య నుండి రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకులు చాలా అంచనాలు పెట్టుకున్నారు. అది కాకుండా లేడీ మెగాస్టార్ సాయి పల్లవి కూడా ఇందులో నటిస్తుండడం సినిమాకు ప్లస్ గా నిలుస్తోంది.





# సింపుల్‌గా అందాల భామ

బాలీవుడ్ బ్యూటీ ఆయేషా ఖాన్ గురించి అందరికీ తెలిసిందే. అప్పుడెప్పుడో ఒక తెలుగు సినిమా చేసి.. మళ్లీ ఇటీవల ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి వరుస అవకాశాలు అందుకుంటోంది అమ్మడు. స్పెషల్ సాంగ్స్ తోపాటు సైడ్ క్యారెక్టర్లు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తోంది. తన అందం, అభిన యంతో ఓ రేంజ్ లో కుర్రకారును ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంటోంది ఆయేషా ఖాన్. సినిమాలు చేస్తూనే.. సోషల్ మీడియాలో కూడా ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది ఈ బ్యూటీ. ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది ఆయేషా ఖాన్. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటోంది. ట్రెండింగ్ సాంగ్స్ కు రీల్స్ చేస్తూ తెగ ట్రెండ్ అవుతుంటోంది. సోషల్ మెసేజెస్ కూడా ఇస్తుంటోంది. ఎక్కువగా శారీల్లో మెరుస్తుంటోంది. చీరల్లో వేరే లెవెల్ అందాలు ఆరబోస్తూ అందిరినీ ఫిదా చేస్తుంటోంది ఆయేషా. . రీసెంట్ గా కొత్త పిక్స్ షేర్ చేసింది బ్యూటీ. ఈసారి చీరలో కాకుండా.. మోడ్రన్ ఔట్ ఫిట్ లో సందడి చేసింది. గర్ల్స్ ఫేవరెట్ కలర్ అయిన బేబీ పింక్ కలర్ డ్రెస్ లో తళుక్కుమంది. ఫుల్ డిజైనింగ్ వర్క్ బ్లౌజ్ వేసుకున్న అమ్మడు.. ఓరగా చూస్తూ క్లీన్ బౌల్డ్ చేస్తోంది. సింపుల్ గా హెయిర్ లీవ్ చేసి కుర్రాళ్ల మనసులు దోచేస్తోంది. క్రేజీ క్యాప్షన్ తో నెటిజన్ల మైండ్ బ్లాక్ చేస్తోంది.

# మంకీ మ్యాన్ రిలీజ్‌కు బ్రేకులు




స్లమ్ డాగ్ మిలియనీర్ లాంటి ఆస్కార్ విన్నింగ్ మూవీలో నటించిన దేవ్ పటేల్ ఆ తర్వాత బాలీవుడ్ సహా హాలీవుడ్ లోను పలు చిత్రాల్లో నటించాడు. అతడి నటన, ఆల్ రౌండర్ నైపుణ్యానికి గొప్ప పేరొచ్చింది. బాలీవుడ్ లో ఎందరు స్టార్లు ఉన్నా కానీ దేవ్ తనదైన ఒరవడితో ముందుకు సాగుతున్నాడు. అయితే అతడు నటించిన తాజా చిత్రం 'మంకీ మ్యాన్' ఇండియా రిలీజ్ ఇబ్బందుల్లో పడడం అభిమానుల్లో చర్చగా మారింది.
దేవ్ నటించిన 'మంకీ మ్యాన్' నిజానికి ఏప్రిల్‌లో వార్తల్లో నిలిచింది. ఎందుకంటే అభ్యంతరకర సన్నివేశాల కారణంగా ఈ సినిమాను భారతదేశంలో విడుదల చేయడానికి అనుమతి లభించలేదు. ఇప్పుడు రెండు నెలల తర్వాత కూడా ఈ సినిమా అస్పష్టంగా ఉందని రిలీజ్ కి అడ్డంకులు తొలగలేదని కథనాలొస్తున్నాయి. మీడియా కథనాల ప్రకారం ..సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ అధికారికంగా నిషేధించకుండా విడుదలను అడ్డుకుంది. ఈ చిత్రం భారతదేశంలో ఏప్రిల్ 19న విడుదల కావాల్సి ఉంది. మతం రాజకీయాల మధ్య అనుబంధాన్ని నొక్కిచెప్పే సన్నివేశాలు ఇబ్బందికరంగా ఉన్నాయని ఫిర్యాదు అందగా, యూనివర్సల్ స్టూడియోస్ మార్పులు చేసింది. రాజకీయ బ్యానర్ల రంగును కూడా కుంకుమ నుంచి ఎరుపు రంగులోకి మార్చారు. సినిమాటోగ్రాఫ్ (సర్టిఫికేషన్) రూల్స్ ప్రకారం.. మార్చిలో నోటిపై చేసిన మూవీ నేపథ్యం 1983 వెర్షన్ లో ఉన్నది. ఎగ్జామినింగ్ కమిటీకి రిఫర్ చేయడానికి సినిమాకి ఐదు రోజుల గడువు ఉంది. ఈ గడువు మే నెలలో ముగిసిపోయినప్పటికీ సెన్సార్ వారు ఎగ్జామినింగ్ ఆఫీసర్లకు ఈ చిత్రాన్ని ప్రదర్శించలేదని కథనాలొస్తున్నాయి.దేవ్ పటేల్ స్వీయదర్శకత్వంలో నిర్మించిన అమెరికన్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం మంకీ మ్యాన్ లో శోభితా ధూళిపాలా, షార్ట్ లో కోప్లీ, పిటోబాష్, విపిన్ శర్మ సహాయక పాత్రల్లో నటించారు. అవినీతి అధికారులు, అవ్యవస్థకు కారకులపై ప్రతీకారం తీర్చుకునే అటవీ గ్రామస్థుడి పాత్రలో దేవ్ ఇందులో నటించాడు. ఒక అనామక యువకుడు తన తల్లిని హత్య చేసిన అవినీతి నాయకులపై ప్రతీకారానికి సిద్ధమయ్యాక ఏం జరిగిందన్నది తెరపైనే చూడాలి. పేద వారు.. శక్తి లేనివారిని క్రమపద్ధతిలో బలిపశువులను చేస్తూనే ఉండే అధికారులపై దాడి ఎలా జరిగిందన్నదే ఈ సినిమా థీమ్.

# దేవ కన్య

ఈ మధ్యకాలంలో తెలుగు ఇండస్ట్రీలోకి కొత్త హీరోయిన్లు రాక ఎక్కువైంది.. అందులో కొందరు హీరోయిన్లు మొదటి సినిమాతోనే మంచి హిట్ టాక్‌ను అందుకుంటే.. మరికొందరు మాత్రం ఫస్ట్ మూవీతో తర్వాత మళ్ళీ తెలుగు సినిమాలు చెయ్యలేదు.. 67వ ప్రపంచ సుందరి పోటీల్లో నిలిచి గెలిచిన ముద్దుగుమ్మ మానుషి చిల్లర్ బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ అవ్వాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. మోడలింగ్‌తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మలు చాలామంది హీరోయిన్స్ గా మంచి గుర్తింపు సొంతం చేసుకున్నారు. వారి దారిలోనే మానుషి చిల్లర్ కూడా మంచి సినిమాలు చేయడం ద్వారా ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నాలు చేస్తుంది. అయితే అదృష్టం కలిసి రాకపోవడంతో ఈ అమ్మడికి ఆఫర్లు ఆశించిన స్థాయిలో రావడం లేదు. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. బాలీవుడ్‌లో వరుస సినిమా అవకాశాలను అందుకుంటూ బిజీగా ఉంది.. మరోవైపు సోషల్ మీడియాలో హాట్ ఫోటోలను షేర్ చేస్తూ కుర్రాళ్లకు నిద్ర లేకుండా చేస్తుంది.. తాజాగా గార్జియస్ లుక్‌లో ఉన్న ఫోటోలను షేర్ చేసింది. లాంగ్ డ్రెస్సులో దేవకన్య లాగా ఉండే ఫోటోలను షేర్ చేసింది.. ఆ డ్రెస్సులో అమ్మడు అందాలు యూత్ ను బాగా ఆకట్టుకున్నాయి.. ప్రస్తుతం ఈ ఫోటోలు లైకులు, కామెంట్లతో ట్రెండ్ అవుతున్నాయి.. మీరు ఒక ఒక లుక్ వెయ్యండి..

